




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :67 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 09 మంగళవారం డిసెంబర్2025


# సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్

**-2025-26 తొలి అర్ధ సంవత్సరంలో 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి నమోదు-పారిశ్రామిక రంగంలో 12.05 శాతం, సేవల రంగంలో 11 శాతం వృద్ధి**

**-గత ఐదేళ్లలో రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయిందన్న సీఎం-తలసరి ఆదాయం జాతీయ సగటును దాటి రూ.2.66 లక్షలకు చేరింది**

**-ఈ ఆర్థిక సంవత్సరానికి 17.11 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని వెల్లడి**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ తిరిగి ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటు 10.91 శాతంగా నమోదైంది. ఇదే కాలానికి జాతీయ సగటు 8.8 శాతంతో పోలిస్తే ఇది గణనీయంగా అధికం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంగాల వారీగా ఆర్థిక ప్రగతి వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక రంగం తిరిగి గాడిలో పడిందని, అన్ని రంగాల్లోనూ సానుకూల వృద్ధి కనిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

### రంగాల వారీగా ప్రగతి ఇలా...!

2025-26 రెండో త్రైమాసికం నాటికి వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు సీఎం వివరించారు. ఈ త్రైమాసికంలో వ్యవసాయ, అనుబంధ రంగాల స్థూల విలువ జోడింపు (జీవీఏ) రూ.1,25,571 కోట్లుగా ఉండగా, పారిశ్రామిక రంగం జీవీఏ రూ.86,456 కోట్లు, సేవల రంగం జీవీఏ రూ.1,60,075 కోట్లుగా నమోదైంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగం 2.78 శాతం నుంచి ఏకంగా 12.20 శాతానికి ఎగబాకి జాతీయ సగటును అధిగమించడం విశేషం. వ్యవసాయ రంగంలో 11.43 శాతం వృద్ధిరేటు సాధించగా, అందులో మత్స్య, ఆక్వాకల్చర్ రంగాల్లో రికార్డు స్థాయిలో 26.27 శాతం వృద్ధి కనిపించింది. వరి దిగుబడి గతంతో పోలిస్తే 23.95 శాతం పెరిగి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. అరటి దిగుబడిలో అనూహ్యంగా 151.2 శాతం వృద్ధితో 37.31 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. మత్స్య, రొయ్యల దిగుబడి కూడా వరుసగా 17.30, 27.09 శాతం పెరిగింది.

పారిశ్రామిక రంగంలో మైనింగ్ 18.43 శాతం, తయారీ రంగం 11.66 శాతం, నిర్మాణ రంగం 11.81 శాతం వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ ఉత్పత్తి 19.12 శాతం పెరిగి 26,837 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. సేవల రంగంలో రియల్ ఎస్టేట్ 14.31 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, ఆతిథ్య రంగం 8.50 శాతం, రవాణా రంగం 5.99 శాతం వృద్ధిని సాధించాయి. ఈ త్రైమాసికంలోనే జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో రవాణా జరగగా, 14.98 లక్షల మంది విమాన ప్రయాణాలు చేశారు.

### గత ఐదేళ్ల పాలనతో పోలిక

ఈ సందర్భంగా 2014-19 మధ్య టీడీపీ పాలన, 2019-24 మధ్య గత ప్రభుత్వ పాలనలో నమోదైన వృద్ధిరేటును చంద్రబాబు



పోల్చిచూపారు. 2014-19 మధ్య జీఎస్‌డీపీ వృద్ధి 13.49 శాతంగా ఉంటే, 2019-24 మధ్య అది 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రం సుమారు రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీని నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వృద్ధి కొనసాగి ఉంటే రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేదని విశ్లేషించారు.

తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించిందని, 2018-19లో రూ.1,54,031గా ఉన్న తలసరి ఆదాయం 2023-24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగిందని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే దానిని రూ.2,66,240కి పెంచగలిగామని తెలిపారు. ఇది ప్రస్తుత జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324 కంటే ఎక్కువని గుర్తుచేశారు.

### భవిష్యత్ లక్ష్యాలు.. స్వర్ణాంధ్ర-2047

ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలోనే రూ.7,58,270 కోట్ల జీఎస్‌డీపీ సాధించామని, వార్షిక లక్ష్యంలో ఇది 41 శాతమని చంద్రబాబు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.18,65,704 కోట్ల జీఎస్‌డీపీతో 17.11 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

2014-19 మధ్య సాధించిన 13.49 శాతం వృద్ధిరేటును కొనసాగించగలిగితే స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.292 లక్షల కోట్లకు, తలసరి ఆదాయం రూ.49 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. సుస్థిర ప్రగతితో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు స్పష్టం చేశారు.



# చైనాలోని ఆ ప్రావిన్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాం:

## గ్లోబల్ సదస్సులో రేవంత్ రెడ్డి

చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్వాంగ్‌డాంగ్ రెండు దశాబ్దాల్లోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో ఆయన మాట్లాడుతూ, కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది తమ ఆశయమని అన్నారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలను, అభిప్రాయాలను స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలనేది తమ ఆశయమని అన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడితే అసాధ్యమేమీ కాదని అన్నారు. అందరి సహకారంతో లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రమని, దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నప్పటికీ, 5 శాతం ఆదాయం ఇస్తున్నామని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని అన్నారు. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని అన్నారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నామని అన్నారు. అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనాను అమలు చేయదలిచామని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు మాకు ఆదర్శమని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# తిరుపతి ఘటనపై హోంమంత్రి అనిత సీరియస్..

**-దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం**



తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా సాక్ష్యాధారాలు, ఇతర కీలక సమాచారం సేకరించేందుకు ఒక ప్రత్యేక పోలీసు బృందాన్ని ఒడిశాకు పంపినట్లు అనిత వెల్లడించారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను హోంమంత్రి ఆదేశించారు.

# తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ ఆమ్రపాలికి చుక్కెదురు

తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ అక్టోబరులో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఆమె క్యాట్‌లో సవాల్ చేశారు. దీంతో ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై డీవోపీటీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరఫు న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.



# రాజేంద్రప్రసాద్ మానవతా సేవలు వెలకట్టలేనివి: ప్రత్తిపాటి

**- సీసీఎల్ వ్యవస్థాపకులు పట్టణంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి రూ.15 లక్షల విరాళమందించి తన ఉదారత చాటుకున్నారు**

**- మాజీమంత్రి ప్రత్తిపాటితో సమావేశమైన సీసీఎల్ సంస్థ వ్యవస్థాపకులు చల్లా రాజేంద్రప్రసాద్**

చిలకలూరిపేట అక్షర విజేత
సీసీఎల్ (ప్రొడక్ట్స్) వ్యవస్థాపకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న మానవతాసేవలు వెలకట్టలేనివని, వారి సహకారంతో పేదల జీవితాలు వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దిగ్గజ వ్యాపారవేత్త, సామాజిక సేవా తత్పరులు చల్లా రాజేంద్రప్రసాద్ .. తనను కలిసిన సందర్భంగా ప్రత్తిపాటి ఆయన్ని ఘనంగా సన్మానించారు. స్థానిక నివాసంలో ప్రత్తిపాటితో సమావేశమైన రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి.. ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. పేట ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ఏర్పాటు, నిర్వహణలో రాజేంద్రప్రసాద్ తనవంతు చేయూత అందించినట్టు చెప్పారు.గౌరవ



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి సతీమణి శ్రీమతి భువనేశ్వరి గారి చేతులమీదుగా గతంలో ప్రారంభమైన తాగునీటి పథకం కోసం రూ.15లక్షల విరాళం అందించడం ద్వారా రాజేంద్రప్రసాద్ తన సేవా తత్పరతను చాటుకున్నారని, ఆయన



దాతృత్వంతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. రాజేంద్రప్రసాద్ మాదిరే ఉన్నతస్థానాల్లోని ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాల్ని పేదల జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నతులుగా మార్చాలనే సదాశయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) లో భాగంగా సంపన్నులు తమ సంపాదనలో ఎంతోకొంత పేదల అభ్యున్నతికి వినియోగించి, సమాజ ప్రగతికి తోడ్పాటు అందించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిలో సంసన్నుల భాగస్వామ్యంతో.. ఉత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి

**-పేదల అభ్యున్నతితో పాటు. అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలి.**

**-ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు, కూటమినాయకులతో కలిసి మొక్కలు నాటిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత
ప్రభుత్వం.. ప్రజలు.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని , పేదల జీవితాల్ని నిలబెట్ట డంతో పాటు...సమాజనిర్మాణంలోనూ వారు తమదైన ముద్ర వేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.

ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కీ.శే.పమిడి శేషమ్మ వర్ధంతి సందర్భంగా ప్రముఖ వైద్యురాలు శ్రీమతి కందిమళ్ల జయమ్మ సహకారంతో మురికిపూడి గ్రామ ఆశ్రమంలో సోమవారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆర్గనైజేషన్ సభ్యులు.. కూటమినాయకులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఒయాసిస్ ఆధ్వర్యంలో 3 ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రహరీ గోడను పరిశీలించిన



ప్రత్తిపాటి తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగించారు. పేదల సంక్షేమంతో పాటు.. సమాజాభివృద్ధిలోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రికైన పీ-4 పథకానికి సార్థకత చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గం నుంచి దేశ, విదేశాల్లో స్థిరపడిన వారిని సంప్రదించి, వారి భాగస్వామ్యంతో గ్రామాల రూపు రేఖలు మార్చేదిశగా కూటమిశ్రేణులు కార్యాచరణ రూపొందించాలన్నారు. మన



ఆలోచనలు..ఆచరణల్లో చిత్తశుద్ధి ఉంటే దాతలు కచ్చితంగా చేయూత అందిస్తారని, వారిని ఆ దిశగా ఒప్పించడమే ప్రధానమని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఒయాసిస్ అధ్యక్షురాలు కందిమల్ల జయమ్మ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీర రెడ్డి, గట్టినేని రమేష్ , కరణం విజయ, దండా గోపి, కందిమల్ల నారాయణ మూర్తి, పి. రమాదేవి, కోలా విజయ లక్ష్మీ, ఒయాసిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న నాయకుడు మార్గాని

కడియం, కుల,మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందించడంలో మనసున్న నాయకుడు మార్గాని సత్యనారాయణ అని లూధరన్ చర్చ్ సి ఆర్ వీరవల్లి నవీన్ కుమార్ అన్నారు. కడియం మండలం కడియపులంక గ్రామ సెయింట్ జాన్స్ లూధరన్ చర్చి సి ఆర్ వీరవల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో లూధరన్ చర్చ్ పెద్దలు ఏపీఐబిసీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మార్గాన్ని సత్యనారాయణ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏపీఐబిసీ డైరెక్టర్ గా ఆయన్ని నియమించడం ఎంతో ఆనందదాయకమన్నారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ చర్చి నిర్మాణంలో ఆయన అందించిన సహాయ సహకారాలు మర్చిపోలేమన్నారు. అనంతరం మార్గాన్ని మాట్లాడుతూ లూధరన్ చర్చితో ఉన్న అనుబంధం ఎప్పటికీ అలాగే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డెలికెట్ కొప్పుల విజయ్ కుమార్, కస్సే చిన్న రాంబాబు, పరమళ్ళ యోహాను, యడ్ల యోహాను, జక్కల శ్రీను, కొల్లి కిషోర్, కత్తుల రమేష్,సంఘ పెద్దలు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాల సదన్ లో నమోదు చేసుకున్న అనాధ బాలికలకు హెల్త్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మరియు గిద్దలూరులో గల బాల సదన్ లలో నమోదుచేసుకున్న అనాధ బాలికలకు అమృత హెల్త్ స్కీం ద్వారా ప్రైవేట్ ఎన్టీఆర్ వైద్యసేవ కలిగిన నెట్వర్క్ హాస్పిటల్స్ నందు ఉచితంగా వైద్యసేవలు పొందడానికి తగిన హెల్త్ కార్డులను సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా అందచేశారు. బాల సదన్ నిర్వాహకులు ఈ బాలికలలో ఏదయినా అనారోగ్య సమస్యలు గుర్తుంచినట్లయితే వెంటనే ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ నందు చూపించి తగిన వైద్యం ఉచితంగా పొందవలసిందిగాజిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ హేమంత్, ఐ సి డి ఎస్ పీడీ సువర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ కుమార్, బాలసదన్ నిర్వాహకులు , బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ప్రభుత్వ హాస్పటల్‌ను సందర్శించిన కిల్లో సాయిరాం.

అక్షర విజేత అరకులోయ..
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలోని
సోమవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం అరకులోయలో గల ప్రభుత్వ హాస్పిటల్ లో పర్యటించారు, హాస్పిటల్లో వార్డ్ లలో ఉన్న రోగులలతో మాట్లాడారు ఆపరేషన్ థియేటర్ మరియు చిన్నపిల్లల వార్డులను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ హాస్పిటల్లో నెలకొన్న ఎటువంటి సమస్య ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన అన్నారు. గిరిజన ప్రాంత



ప్రజలకు అందరికీ వైద్య సకాలంలో అందించాలని ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని సూపర్డెంట్ ను సూచించారు ఈ కార్యక్రమం లో చినలబుడు మాజీ సర్పంచ్ వంతలా పూర్ణ, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, తెలుగు యువత అసెంబ్లీ దణ్ణయి రమేష్,పంచాయతీ ప్రధానకార్యదర్శి కామేష్, డుంబ్రిగుడ యువ నాయకుడు సునీల్, మాడగడ అధ్యక్షులు సుబ్బారావు బీజేవైఎం దేవా బస్కి మాజీ ఎంపీటీసీ మాణిక్యం టీడీపీ ఆనంద్ బీమన్నా మాజీ ఎంపీటీసీ అప్పలరాజు పెదలబుడు ఉపాధ్యక్షులు మోస్య దాసు అరకు క్లస్టర్ ఇంచార్జి కిల్లో మోహన్ దాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కడియపులంక నుండి సింహాచలం సంపెంగ చెట్లు.

కడియం
కడియం మండలం కడియపులంకలో గల ప్రముఖ దుర్గా నర్సరీ రైతు పెద్దిరెడ్డి శ్రీనివాసు సింహాచలం దేవస్థానానికి ఎంతో విలువైన సంపంగి చెట్లును సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ దేవస్థానానికి విరాళంగా అందజేశారు. హుద్ హుద్ తుఫానులో నేలకొరిగిన సంపంగి చెట్ల



స్థానంలో మరలా వీటిని నాటనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ ఎంప్లాయిస్ అధ్యక్షులు సింహాచలం దేవస్థానం సూపరిండెంట్ హరికృష్ణ తెలియజేశారు. గత సంవత్సరం కూడా సంపంగి చెట్లను పంపించారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, గెద్దం ఆదినారాయణ, పెద్దిరెడ్డి శ్రీనివాసు, చల్లా దుర్గారావు, బాదం పెద్దకాపు తదితర రైతులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు మండలంలో జరగనున్న జనవాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి.


ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం భరింకాలపాడురేపు మంగళవారం వేలేరుపాడు మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్జీల రూపంలో సమర్పించాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలలో ఉన్న లోపాలను, గ్రామ స్థాయి సమస్యలను ఈ వేదికపై స్పష్టంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కార్యక్రమంలో పాల్గొని జనవాణిని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా కోరారు.

# ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమం

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులకు సూచించారు,ఈ నెల 21 నా జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఉద్దేశించి సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్ పోలియో పై అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ 100 శాతం పోలియో చుక్కలు వేయించాలని భావితరాన్ని పోలియో బారిన పడకుండా చూడాలన్నారు, జిల్లాలో 2,09,652 మంది ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలు ఉన్నారని వారిలో అర్బన్ లో 1,93,090 మంది గ్రామీణ ప్రాంతాల్లో 16,562 మంది ఉన్నారని, వారికి పోలియో చుక్కలు వేయడం కోసం 1062 పల్స్ పోలియో బూత్ లను ఏర్పాటు చేశామన్నారు,50 ట్రాన్సిట్



బూత్ లను, 85 మొబైల్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,మిగిలి పోయిన వారందరికీ 22, 23వ తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని,దీనికోసం 2004 టీం లు ఏర్పాటు చేశామన్నారు,జిల్లాలో 85 హైరిస్క్ ప్రాంతాలలో 6,497 మంది చిన్నారులు ఉన్నారని అలాంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోలియో చుక్కలు వేయాలన్నారు, సంబంధిత జిల్లా అధికారులు ఎంపీడీవోలు, సిడిపివోలు అంగన్వాడీలు స్వయం సంఘాలు, సిబ్బంది పల్స్ పోలియో విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ కోరారు,పల్స్ పోలియోపై సినిమా థియేటర్లలో స్లైడ్స్, బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో సీసీటీవీ ల ద్వారా ప్రచారం చేయాలని %+ఎవీజ% అధికారులను, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని APEPDCL అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డి ఆర్ ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ,%ణవీనూ% డా. జగదీశ్వరరావు,%ణఎష్ట్రం% డా. శంకర ప్రసాద్,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.అప్పారావు ,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లకు ఘన సన్మానం

రామకుప్పం. అక్షరవిజేత:-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన కుప్పం నియోజకవర్గానికి చెందిన చెక్కునత్తం మణి మరియు వినోద్ లను కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు ఘనంగా సన్మానించారు. సోమవారం రాష్ట్ర రాజధాని అమరావతి బీసీ భవన్ లో జరిగిన రాష్ట్ర మొదలియా కార్పొరేషన్ పాలకమండలి ప్రమాణ



స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన యువ నేతలు చెక్కునత్త0 మణి మరియు వినోద్ లను పూలమాలలు మరియు దృశ్యాలావులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను,శాంతిపురం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ ,ఐటీడీపి మండల అధ్యక్షుడు భాస్కర్, మాజీ యూత్ అధ్యక్షుడు సుబ్బు, సికే శరత్ తదితరులు పాల్గొన్నారు.?

# కుష్టువ్యాధి పై పోకల సర్వే మరియు అవగాహన

అక్షర విజేత మెంటాడ:
మండలంలో ని జయతి గ్రామం లో పోకల్ సర్వే మరియు అవగాహన కార్యక్రమం ఈరోజు (సోమవారం)చల్లపేట ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కుష్టునిర్మలన అధికారి డా. కె. రాణి ఆదేశాలు మేరకు జయతి గ్రామంలో కుష్టువ్యాధి పై అవగాహన కొరకు పోకల్ సర్వే చేయటం జరిగింది. గతంలో ఏల్ సి డి క్యాంపైన్ లో 3 కుష్టువ్యాధి గ్రాస్తులును గుర్తించం జరిగింది. దీనిలో భాగంగా గ్రామం లో పోకల్ సర్వే 6 టీమ్ తో పీహెచ్ వైద్యధికారి ఎం. ఉషారాణి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రోజున 602 గృహాల్లో ప్రతిఒక్కరిని ఇంటి ఇంటికి వెల్లి ఆరోగ్యకార్యకర్తలు, ఆశాలు కుష్టువ్యాధి అవగాహనా కల్పించి కుష్టువ్యాధి పై సర్వే చేయటం జరిగింది. ఈ సర్వే లో 10 కుష్టువ్యాధి అనుమానిత్తులును గుర్తించటం జరిగింది. ఈ అనుమానితలో 3 కుష్టువ్యాధి గ్రాస్తులును విజయనగరం డీపీఎంవో దుర్గా ప్రసాద్ పర్యవేక్షణలో నిర్ధారణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీహెస్ జి.ఉదయ్ కుమార్, లెప్రా సొసైటీ కోఆర్డినేటర్ లెంక రమణ, %ూచీవీ% కృష్ణవేణి , %మీానూ% లు, ఆశా కార్యకర్తలు పాలొగొన్నారు.



# విద్యావిధానాల అమల్లో మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయానికి విలువ ఇస్తున్నారు : ప్రత్తిపాటి

**- విద్యాబోధనతో పాటు, భోజనం.. యూనిఫామ్..పాఠశాలల ఆధునికీకరణలో ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.**

**- ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలి - నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధికి రూ.6 కోట్లకుపైగా నిధుల కేటాయింపు.**

**- నాదెండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ నున్న 3 తరగతి గదులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి**

**- విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఆవిష్కరణలు పరిశీలించి వారిని, ఉపాధ్యాయుల్ని అభినందించిన ప్రత్తిపాటి**





నాదెండ్ల అక్షర విజేత
దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి ఆ స్థానానికి వచ్చారని, ఒక లక్ష్యంతో జీవితాన్ని కొనసాగించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళామూర్తులను బాలికలు ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితాల్ని కొనసాగించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన తరగతి గదులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.. ముందుగా మహాత్మాగాంధీ, కస్తూర్బా గాంధీ, సావిత్రిబాయి పూలే, బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన వారిని, ఉపాధ్యా యుల్ని అభినందించారు. విద్యార్థినులు తమ ప్రతిభతో తయారుచేసిన వివిధ రకాల ఆవిష్కరణల్ని పరిశీలించి వారిని అభినందించిన అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు.

**ప్రజల ఆలోచనలకి అనుగుణంగానే విద్యావిధానాలు..**

రాష్ట్రంలోని బాల, బాలికలకు మెరుగైన విద్యాబోధన అందించాలన్న గొప్ప లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సబ్జెక్ట్ కు ఒక టీచర్ ఉండాలన్న నిర్ణయం లోకేశ్ దేనని, మరెవరూ ఆ విద్యాశాఖ నిర్వహించినా అది సాధ్యమయ్యేది కాదన్నారు. విద్యార్థులు ధరించే యూనిఫామ్ మొదలు, బోధనాంశాలు.. స్టడీ మెటీరియల్.. భోజనం.. ల్యాబ్ లు, కంప్యూటర్ బోధన వంటి వసతుల కల్పనలో లోకేశ్ ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి తీసుకునే ప్రతి నిర్ణయంపై మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయం తీసుకుంటున్నారని, వారి ఆలోచనలకి అనుగుణంగానే రాష్ట్రంలో బోధనావిధానాల్లో మార్పులు చేశారన్నారు. చిలకలూరిపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అభివృద్ధికి కూడా ప్రభుత్వం రూ.1.60లక్షలు కేటాయించిం దన్నారు. మొత్తం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి దాదాపు రూ.6 కోట్లపైన నిధులు అందించారని ప్రత్తిపాటి తెలిపారు.

విద్యతోనే పేదరికం.. సమాజ అంతరాలు తొలగిపోతాయని, ప్రాథమిక విద్యాభ్యాసంతో పాటు, పది, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించినప్పుడే ఉన్నత చదువలు తేలికవుతాయన్నారు. విద్యార్థుల అవసరాల్లో అతి ముఖ్యమైన ఆటస్థలం కేటాయింపుపై కూడా త్వరలోనే దృష్టి పెడతామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులందరి చదువులు పూర్తయ్యేనాటికి వారికి అవసరమైన ఉద్యోగాలు వారికై ఎదురు చూసేలా కూటమిప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి హరిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ మాధవి లత, ఎంఈవో నారాయణ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కురడగూడ లో వరి కుప్ప దగ్ధం పరిశీలించిన సియ్యారి దొన్నుదొర

అక్షర విజేత అరకులోయ..
అరకు వ్యాలీ మండలం మడగడ పంచాయితీ కురడగూడ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలోకొర్ర చందర్ రావు,కొర్ర లచ్చన్న
వంతల సియ్యారా రైతులకు సంబంధించిన 5 వరి కుప్ప దగ్ధం అయ్యి పూర్తి కాలిపోయింది. సంవత్సర కాలం పాటు కష్టపడి పండించిన పంట కాలిపోవడంతో దిగ్గుతోచని స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేవిధంగా చూడాలని రైతులు వేడుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే అరకువ్యాలీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సియ్యారి దొన్నుదొర. అరకువ్యాలీ మండలం అగ్రికల్చర్ అధికారితో మాట్లాడి నష్టపరిహారం అందేవిధంగా చూడాలని తెలిపారు. అగ్రికల్చర్ అధికారి ఫోన్ లో మాట్లాడుతూ ఇది జాతీయ విపత్తు ద్వారా పంట నష్టం పరిహారం చెల్లించగలమని ఇది కాలీ బూడిద అవ్వటం వలన జాతీయ విప్పత్తు కింద రాదని తెలిపారు. వెంటనే హఠా ఉట్టిన బయలుదేరి సోమవారం కురడగూడ గ్రామాన్ని చేరుకుని కాలిపోయిన పంటను పరిసలించి అక్కడ రైతు తో అక్కడ రైతులను కలిసి వారి యొక్క సమస్యలను క్షుణంగా తెలుసుకొని ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ ని ఫోన్ చేసి రైతుల సమస్యలను వివరించారు, నష్టపరిహాము అందే విధంగా చూస్తామని బాధిత రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్ క్లస్టర్ ఇంచార్జి కొర్ర నాగరాజు మడగడ గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర సుబ్బారావు మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు, జగబంధు,బలరాం. అరకు వ్యాలీ నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 100 హెక్టార్‌లలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం:: కలెక్టర్

**-100 శాతం రాయితీతో రైతులకు మొక్కలు.**

**-బిందు సేద్యం,డ్రిప్ ఇరిగేషన్ లకు రాయితీ.**

**-ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసు కోవాలి.**

అక్షర విజేత విశాఖ బ్యూరో:: విశాఖపట్నం జిల్లా పరిధి లోని 3 మండలాల్లో 100 హెక్టార్ లలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం..ఎన్ .హరేందిర ప్రసాద్ తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కలను 100% రాయితీతో రైతులకు అందిస్తున్నదని,ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటల నిర్వహణకు సంవత్సరానికి రూ.5250 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు హెక్టార్కు రూ.21,000 రాయితీ అందిస్తుందన్నారు,బిందు సేద్యం నీటి వసతి పరికరాలపై కూడా ప్రభుత్వం రాయితీ అందిస్తుందని తెలిపారు,నీటి వసతి కలిగి ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తులను తమ గ్రామాల లోని రైతు సేవ కేంద్రాల్లో అందజేయాలని కలెక్టర్ కోరారు, అలాగే 25- 30 సంవత్సరాలపాటు ఆయిల్ పామ్ స్థిరమైన ఆదాయం ఇచ్చే పంటని, ఒకసారి నాటితే 25 - 30 సంవత్సరాలు వరుసగా ఉత్పత్తిని ఇస్తూ రైతుకు నిరంతర ఆదాయం సమకూరుస్తుందని జిల్లా ఉద్యాన అధికారి శ్యామల తెలిపారు, మొదటి కాపు 3 నుండి 4 టన్నులు వస్తుందని ఎనిమిదేళ్ల వయసు ఉన్న తోటల్లో 8- 10 టన్నుల దిగుబడి వస్తుందని, ప్రస్తుతం టన్ను ధర రూ.19,600 వరకు ఉందన్నారు,తోట వేసిన 3 నుండి 5 సంవత్సరాలు కాలంలో అంతర పంటలుగా కూరగాయలు, అరటి, పూల మొక్కలు వేసి ఆదాయం పొందవచ్చు అన్నారు. 6- 7 సంవత్సరాలు నిండిన తర్వాత కోకో లాంటి పంటలు వేసుకోవచ్చు అన్నారు తద్వార అదనపు ఆదాయం పొందవచ్చు అన్నారు, దళారుల ప్రమేయం లేకుండా శాంతి ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మన జిల్లాలో కొనుగోలు చేస్తారని ఆమె తెలిపారు,పామ్ ఆయిల్ ధర నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ ధర నిర్ణయక కమిటీని ఏర్పాటు చేసిందని ఈ కమిటీలు ఆయిల్ ఫామ్ రైతులు, ప్రొఫెసర్లు, అధికారులు ఉంటారని తెలిపారు,ఈ కమిటీ 3 నెలలకు ఒక్కసారి ధర నిర్ణయిస్తుందని, మొక్కలు వేయడం జరిగిందన్నారు,ఏపీ ఆయిల్ ఫామ్ చట్టం 1933 ప్రకారం రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఫ్యాక్టరీలకు జోన్ పరిధి నిర్దేశించిందని అన్నారు,వారు రైతులకు మొక్కలు సరఫరా చేయటం, సాంకేతిక సలహాలు అందించటం పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి తూకంకు తగ్గట్టు నగదు రైతు ఖాతాలో



దీనికి రైతులు మిల్లుల యాజమాన్యాలు కట్టుబడి ఉంటాయని తెలిపారు,
ఆయిల్ పామ్ ప్రాముఖ్యత దృష్ట్యా ఉద్యాన శాఖ గ్రామాలలో అవగాహన సదస్సులు పెట్టి రైతులు ఆయిల్ ఫామ్ వేసుకునే విధంగా ప్రోత్సవిానస్తున్నదన్నారం, జిల్లాలో భీమిలి,పద్మనాభం,ఆనందపురం మండలాలలో అమలు చేస్తున్నామని,ఇప్పటికే 15 హెక్టార్ల లో జమ చేస్తారన్నారు,వ్యవసాయ రంగంలో స్థిరమైన ఆదాయం ఇచ్చే పంటలలో పామ్ ఆయిల్ ఒకటని, వాతావరణం, నేలలు నీటి వనరులు ఆయిల్ పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయని, ఆయిల్ ఫామ్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని హార్టికల్చర్ అధికారి శ్యామల కోరారు.

## గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య భద్రత కల్పించి తక్షణమే ప్రకటించిన ఎలివేన్స్ ను అమలు చేయాలి -ఏపీ కౌలు రైతు జిల్లా కార్యదర్శి రాకోటి రాములు



అక్షర విజేత మెంటాడ:
గ్రీన్ అంబాసిడర్లకు ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ ఎలిమెంట్స్ 4000 రూపాయలు ప్రతినెల తక్షణమే అమలు చేయాలని గ్రీన్ అంబాసిడర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటు రాములు అధ్యక్షతన ఈరోజు (సోమవారం) ఎంపీడీవో సుదర్శన్ కు తన సాంబార్లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అంబాసిడర్లకు ప్రభుత్వం ఇస్తున్న జీతం కుటుంబ జీవనోపాధికి చాలడం లేదని పెరుగుతున్న నిత్యావతల సరుకులు కొనేందుకు నానా అవస్థలు పడుతున్నామని ప్రతిరోజు తడి పొడి చెత్త సేకరణ, కాలువల పూడికతీత వలన అనారోగ్య బారిన పడుతున్నామని మరియు ఇతర వ్యాధులు వచ్చే ఆస్కారము ఉందని అప్పులు చేసి వైద్యం పొందుతున్నామని అందువలన ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ ఎలివేన్స్ ఈ నెల నుండి అమలు చేయాలని మాలో కొంతమందికి ఐదు నుంచి మూడు నెలల వరకు జీతాలు అంద లేదని అందువలన పస్తులతో పనులు చేస్తూ కాలం వెలబుచుతున్నామని మరియు రిక్షా రిపేర్లు ఖర్చులతో సతమతమవుతున్నామని ప్రభుత్వం తక్షణమే జీతాలు చెల్లించే ఆదుకోవాలని, బూట్లు, బ్లౌజులు ఇతర రక్షణ పరికరాలు అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నెలకు 25000 జీతం చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో సుదర్శన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనక దుర్గాదేవి అన్నదాన సమారాధన




అక్షర విజేత మెంటాడ:
మండల కేంద్రమైన మెంటాడ లో శ్రీ కనకదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో అమ్మవారి మాలలు ధరించిన భవాని భక్తుల ఆధ్వర్యంలో ఈరోజు (సోమవారం) ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రసాద అన్నదాన సమారాధన నిర్వహించారు. మెంటాడ గ్రామం తో పాటు ఆగూరు, తమ్మిరాజుపేట,పిట్టాడ మర్రి వలస, మల్యాడ వలస, సారాడ వలస తదితర గ్రామాల ప్రజలు సుమారు 5000 మంది పేద గొప్ప పెద్ద చిన్న అన్న తారతమ్యము లేకుండా అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి కరుణ కటాక్షాలు ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాలలు వేసిన భవాని భక్తులు, యువత, మహిళలు వడ్డన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాద అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు.

## కనక మహాలక్ష్మి అమ్మవారి ఆదాయం 67 లక్షలు



అక్షర విజేత విశాఖ బ్యూరో:: విశాఖ బురుజు పేట లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆదాయం నలబై రోజులకు గాను(అక్టోబర్ 29 నుండి డిసెంబర్ 8 వరకు)అరవై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడువందల ఎనభై నాలుగు రూపాయలు లభించిందని ఆలయ ఈవో కె.శోభారాణి తెలిపారు,అలాగె అమ్మవారికి ఈ నలభై రోజులలొ బంగారం 47.500 గ్రా/లు వెండి 669 గా/లు భక్తుల ద్వారా లభించిందని ఈవో తెలిపారు.

# యడ్లపాడు మండలం చెంఘిస్ ఖాన్ పేట గ్రామంలో ఉన్న మాత సేవా సంస్థ నకు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి వారు శ్రీ మర్రి రాజశేఖర్ చేతుల మీదగా ఎల్ఈడి టీవీని బహుకరణ

చెంఘిస్ ఖాన్ పేట అక్షర విజేత

ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయడం అనే ఆలోచన కలగటమే చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఎంత సంపాదించాం, ఎన్ని బిల్డింగులు కట్టాం, ఎంత ఆస్తులు కూడా పెట్టాం అనేటువంటి పరిస్థితిలో ఉన్నాం. మరి ఇటువంటి పరిస్థితుల్లో కూడా తనకు ఉన్నదాంట్లోనే సాటివారికి సహాయపడాలని మాత సేవా సంస్థను స్థాపించి ఈ గ్రామంలో ఉన్నటువంటి పేదలు అవసరం ఉన్నటువంటి వారి అందరికీ ఈ సంస్థ ద్వారా ఉదయం సాయంత్రం ఆహారం అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ విషయంలో కటకంశెట్టి శివరామకృష్ణ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. వారు భవిష్యత్ లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి భగవంతుడు వారికి ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఇటువంటి సేవా సంస్థల అవసరాలు తెలుసుకుని వారికి సహాయం చేసే మంచి గుణవంతులు మరి కొందరు ఉంటారు. అలాంటి వ్యక్తి కొమ్మాలపాటి శ్రీనివాసరావు మరియు వారి మిత్రబృందం వారు విద్యా వైద్య రంగానికి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చే కొమ్మాలపాటి శ్రీనివాసరావు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి ని స్థాపించి నిరుపేదలకు, విద్యార్థులకు ఎనలేని సేవలందిస్తున్నారని అన్నారు. శ్రీనివాస రావు మొదటి నుండి కూడా వ్యాపారం కన్నా సేవ అంటేనే ఎక్కువ ఇష్టం ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా వారిని ఆదుకొని వారి ఎదుగుదలను చూసి సంతోషించే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు. తనకున్న దాంట్లో కొంత సేవ కోసం ఖర్చు చేయాలని అందులో భాగంగా విద్యార్థులు వారి ఉన్నత విద్య కొరకు స్కాలర్షిప్లు ఇవ్వడం, ల్యాప్టాప్లు ఇవ్వడం ఇలా వారి అవసరాలు తెలుసుకొని వారికి సహాయపడే గొప్ప గుణమున్న మనిషి ఆయన అని అన్నారు . అలాంటి వ్యక్తి వారి మిత్ర బృందం ఈరోజు ఈ ఆశ్రమానికి ఇక్కడ ఉంటున్న ప్రజల వినోదం కోసం సుమారు 50



వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ బహుకరించటం చాలా సంతోషించదగ్గ విషయం అని అన్నారు. వారిపైన వారి మిత్ర బృందం పైన భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని నేను కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇనాదుల ఆంజనేయులు , మిర్చి యార్డు మాజీ డైరెక్టర్ మన్నవ వెంకటేశ్వర్లు , యలమంచిలి వేణు , ధూళిపాళ్ల నాగేశ్వరరావు , పిట్టల నారాయణ , తులం సుబ్బారావు , శనగల శివయ్య తదితరులున్నారు

# నేడు మీడియా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ లోగా ఆవిష్కరణ

అక్షర విజేత పెందుర్తి::మీడియా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ ఈరోజు పెందుర్తి ప్రెస్ క్లబ్ ఆవరణ లో జరగనుందని సీనీయర్ జర్నలిస్టులు సింగం పల్లి శ్రీనివాస్,కె.నాగేశ్వరరావు,ఆదినారాయణ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



తెలిపారు,ఈ యూనియన్ భవిష్యత్తులో పాత్రికేయుల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని సింగంపల్లి శ్రీనివాస్ అన్నారు,అలాగే మరో సీనియర్ పాత్రికేయులు ఆదినారాయణ మరియు నాగేశ్వరరావు మాట్లాడుతూ సభ్యులు అందరి సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ తమవంతు క్రృషి చేస్తామన్నారు,అలాగే ఈ యూనియన్ లోగో ఆవిష్కరణ తొ పాటుగా యూనియన్ కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళిక గూర్చి చర్చిస్తామన్నారు, అలాగే ఆదినారాయణ శాశ్వత గౌరవ అధ్యక్షులు గాను కే.నాగేశ్వరరావు శాశ్వత గౌరవ సలహాదారు గాను ఉన్న ఈ యూనియన్ కు త్వరలో కార్యవర్గాన్ని సభ్యులు తొ చర్చించి ప్రకటిస్థామని శ్రీనివాస్ తెలిపారు, కార్యక్రమంలో అధికసంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యతిరేకంగా ఉన్న విత్తన బిల్లు విద్యుత్ బిల్లులు ఆపకపోతే ఉద్యమాలు ఉద్యమిస్తాం

## -రైతు సంఘం మంత్రాలయం మండల కార్యదర్శి ఎస్ వీరేష్

అక్షర విజేత మంత్రాలయం

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఏ ఐ కె ఎస్ ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం సూగురు గ్రామంలో డిసెంబర్ 8న విద్యుత్ బిల్లు 2025 విత్తన బిల్లు 2025 బిల్లులకు వ్యతిరేకంగా ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా ఉద్దేశించి రైతు సంఘం మంత్రాలయం మండల కార్యదర్శి ఎస్ వీరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తీసుకు వస్తున్న విద్యుత్ బిల్లు 2025 మరియు విత్తన బిల్లు 2025 ఇవి రెండు కూడా వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం పడుతుందని వారు అన్నారు అదేవిధంగా విద్యుత్ బిల్లు 2025 ప్రకారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యుత్తు పంపిణీ సంస్థలు ప్రైవేట్ పరం అవుతాయి దీనివల్ల రైతులకు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఉండదు దళిత గిరిజనులు వివిధ సామాజిక తరగతులు పేదలు బలహీన వర్గాలకు ఇచ్చే విద్యుత్తు రాయితీ చిన్నచిన్న పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్తు రాయితీ ఉండదు దానితోపాటు గృహ వినియోగదారులపై ఇప్పటికి ఉన్న విద్యుత్తు చార్జీలకు అదనంగా మరింత భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు వ్యతిరేకంగా ఉన్న విత్తన బిల్లు విద్యుత్ బిల్లులు ఆపకపోతే పెద్ద ఎత్తున రైతులను కూడగట్టి ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని



హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం అధ్యక్షులు కే యోగప్ప కాశీం బ్రహ్మయ్య నాగేష్ తిక్కన్న మల్లప్ప బాలగడ్డి రైతులు పాల్గొన్నారు

# రవాణా అధికారుల పేరుతో వసూళ్లు, ఐదుగురి మరణానికి కారణమైన వ్యక్తి పోలీసుల అదుపులో!



చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట (రూరల్): రవాణా శాఖ అధికారుల పేరుతో వసూళ్లకు పాల్పడటంతో పాటు, జాతీయ రహదారిపై ఒక కంటైనర్‌ను ఆపి, ఐదుగురి మరణానికి కారణమైన కేసులో నిందితుడు లిమదమంచి వెంకట అనుగ్న నాయుడు (వెంకటనాయుడు)లిను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వెంకటనాయుడు రవాణా అధికారులమంటూ హైవేపై వాహనాలను ఆపి అక్రమంగా డబ్బులు వసూలు చేసేవాడు. ఈ క్రమంలోనే తాజాగా ఒక కంటైనర్‌ను హైవేపై ఆపడం వలన జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మరణించినట్టు సమాచారం. ఈ ఘటన తీవ్రమైన నేపథ్యంలో, వెంకటనాయుడును చిలకలూరిపేట గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు తీవ్రత దృష్ట్యా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మరియు పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు స్వయంగా చిలకలూరిపేట పీఎస్‌కు వచ్చి కేసు వివరాలను సమీక్షించారు

పోలీసుల సీరియస్ చర్యలువెంకటనాయుడు తండ్రి ఏఎస్సై మదమంచి శ్రీనివాసరరావు కావడంతో, ఈ వ్యవహారాన్ని పోలీసులు అత్యంత సీరియస్‌గా పరిగణించారు. ఎలాంటి ప్రభావాలకు తావు లేకుండా, ఈ కేసులో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వెంకటనాయుడుపై పూర్తిస్థాయి విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కోటప్పకొండలో వైభవంగా ఆరుద్రోత్సవం

## - పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

కోటప్పకొండ అక్షర విజేత

ప్రతిష్టాత్మక శైవ క్షేత్రం కోటప్పకొండలో శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆరుద్రోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. నిన్న రాత్రి శిఖరంపై వెలిసిన పవిత్ర 'జ్యోతి దర్శనం' చేసుకున్న అనంతరం, తెల్లవారుజామున స్వామివారికి నిర్వహించిన మహా అభిషేకంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ... "మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున శివుడు ఆనంద తాండవం చేసిన పవిత్ర దినం ఇది. ఈ రోజు స్వామివారిని అభిషేకించడం వెయ్యి కార్తీక మాసాల అభిషేకంతో సమానం. జ్యోతి దర్శనం మరియు స్వామివారి సేవలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను." అని తెలిపారు.



# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ జె వి.సంతోష్

పల్నాడు జిల్లా అక్షర విజేత

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్ధిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 134 ఫిర్యాదులు అందాయి.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. నరసరావుపేట టౌన్ అరండల్ పేట నివాసి అయిన ఫిర్యాది టిఫిన్ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు, కొన్ని నెలల క్రితం ఫిర్యాది తమ్ముడు (బాబాయి కొడుకు) ఫిర్యాదుతో మంచి సత్సంబంధాలు, రాకపోకలు ఉండటంతో గతంలో ఫిర్యాది వద్ద ఉన్న కొన్ని బంగారు ఆభరణాలు(72 గ్రాములు) బ్యాంకులో పెట్టి కొంత డబ్బు అప్పుగా తీసుకుని కొన్ని నెలల తర్వాత అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లించి బంగారు ఆభరణాలు తిరిగి ఇచ్చినట్లు, ఇది గమనించిన ఫిర్యాది తమ్ముడు ఆయన భార్య ఇద్దరు ఒకరోజు ఫిర్యాది ఇంటికి వచ్చి మేము ఒక స్థలాన్ని కొనుగోలు చేయాలని అనుకుంటున్నాము. అది చాలా తక్కువ రేటుకు వస్తుంది. అక్కడ ఇల్లు కట్టుకుంటాము. కొంత డబ్బు తక్కువగా ఉంది కనుక ఫిర్యాది వద్ద ఉన్న బంగారం ఆభరణాలు ఇస్తే అవి తాకట్టు పెట్టి,డబ్బులు తీసుకొని స్థలాన్ని కొనుగోలు చేస్తాము. కొన్ని నెలల్లోనే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించి అప్పగిస్తామని నమ్మించినట్లు, దానికి గాను ఫిర్యాది మరియు ఫిర్యాది భర్త సరే అని ఒప్పుకొని ఎలాంటి కాగితాలు వ్రాసుకోకుండా కేవలం నోటి మాటలు నమ్మి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు (72 గ్రాముల బంగారం) వారికి అప్పగించినట్లు, ఆభరణాల విలువ ఇప్పటి మార్కెట్ రేటు ప్రకారం సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందని, అదే ఫిర్యాది జీవనానికి ఆధారమని, ఫిర్యాది దగ్గర బంగారు వస్తువులు తీసుకున్న తర్వాత నుండి వారికి ఫోన్లు చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు,కాగా వారు నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లో అద్దెకు ఉండే నివాసాలకు వెళ్లి విచారించగా వారు మకాం మార్చి వెళ్లిపోయినట్లు గా తెలుసుకున్నట్లు, ఎటు వెళ్లినారో ఇప్పటివరకు తెలియనందున వారి గురించి విచారించి తనకు న్యాయం చేయవలసిందిగా అడిషనల్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. నరసరావు పేట కు చెందిన ఫిర్యాది తన కూలి డబ్బులతో మార్గదర్శి నందు చిట్ వేసినట్లు,సదరు చిట్ తాలూకా 13,96,000/- రూపాయలు ఫిర్యాదు అకౌంట్ నందు జమ అయినట్లు, ఫిర్యాదుకు పరిచయస్తురాలు ఇంటికి వస్తూపోతూ ఉండగా చీటీ పాట తాలూకా డబ్బులు వచ్చాయని తెలిసి ఆమె ఫిర్యాది తో వేరే వారికి డబ్బులు ఇవ్వాలని, వారు ఒత్తిడి చేస్తున్నారని, వారికి చెల్లించే వడ్డీ ఇస్తాను అని సదరు డబ్బులు ఇవ్వమని ఫిర్యాది పరిచయస్తురాలు మరియు ఆమె భర్త ఫిర్యాది తో ప్రాధేయపడగా ఫిర్యాది తనకు తెలిసిన పరిచయస్తురాలు అనే నమ్మకంతో ఈ డబ్బులు మరియు ఆమె ఇంట్లో గల1,04,000/- రూపాయలు కలిపి 15 లక్షల రూపాయలు ఇచ్చినట్లు దానికి గాను షూరిటీగా ఆమె ఫిర్యాది కి ప్రోనోటు రాసి ఇచ్చి, దానికి షూరిటీ గా చెక్కు ఇచ్చినట్లు, అయితే సదరు పరిచయస్తురాలు ఫిర్యాది కు ఇచ్చిన ప్రోనోటు మీద ఒక రకంగా సంతకం పెడితే ఫిర్యాది కు ఇచ్చిన చెక్కు నందు ఒక రకంగా అనగా చెక్కు మరియు నోటు చెల్లకుండా సంతకాలు చేసినట్లు, ఆ తదుపరి ఫిర్యాది ఎన్నిసార్లు డబ్బులు అడిగినను డబ్బులు ఇవ్వకుండా ఆమె మరియు ఆమె భర్త ఇరువురు బెదిరింపులకు పాల్పడుతున్నందున అనుమానం వచ్చిన ఫిర్యాది తన వద్ద ఉన్న ప్రోనోటు మరియు చెక్కు చూపించగా ఆమె రకరకాలుగా సంతకాలు చేసినట్లుగా చెప్పి అవి చెల్లవని చెప్పినట్లు, సదరు విషయమై పరిచయస్తురాలిని మరియు ఆమె భర్తను అడగగా వారు ఫిర్యాదిని బెదిరిస్తూ మేము కావాలనే చెక్కులు, నోట్లు చెల్లకుండా నీకు సంతకాలు చేశామని, నీకు చేతనైనది చేసుకోమని, దిక్కున్న చోట చెప్పుకో అని తిట్టినట్లు,మంచి మాటలతో నమ్మించి, మోసగించి ఫిర్యాది వద్ద డబ్బులు తీసుకొని కావాలనే దురుద్దేశం పూర్వకంగా మోసగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవలసిందిగా అడిషనల్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఫిర్యాది కి ది ఆగస్టు.06.2019 వ తేదీన బెల్లంకొండ మండలం పాపాయ పాలెం గ్రామానికి చెందిన వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిపించినట్లు, తదుపరి కొన్నాళ్లు కాపురం సజావుగా జరిగినట్లు, పది నెలల క్రితం భార్యాభర్తల మధ్య కొన్ని మనస్పర్ధలు కారణంగా చిన్నచిన్న గొడవలు జరిగినట్లు, దానికి గాను ఫిర్యాది అత్తమామలు ఫిర్యాది కు సంతానం కలుగలేదనే కారణంతో తరచూ మానసికంగా వేధిస్తూ నీకు సంతానం కలగలేదు కనుక మా కుమారునికి వేరొక పెళ్లి చేస్తామని, ఎక్కువ కట్నం ఇచ్చే వాళ్ళు ఉన్నారని, ఫిర్యాదిని తిడుతూ కొడుతూ చాలా రకాలుగా వేధించి, కొట్టి ఇంటి నుండి పంపి వేసినట్లు, ఫిర్యాది తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహకారంతో ఫిర్యాది అత్తమామల తో మాట్లాడి కాపురానికి పంపుదామని ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినప్పటికినీ మాకొద్దు అని, ఫిర్యాది మంచిది కాదు అని ఫిర్యాది భర్తకు వేరొక అమ్మాయితో పెళ్లి చేస్తామని అత్తమామలు బెదిరించుచున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది అడిషనల్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ఫిర్యాది యలమంద గ్రామంలో నివసిస్తున్నట్లు, ఫిర్యాది కి ఇద్దరు సంతానము. వారిలో ఒక అబ్బాయికి 16 సం. ఫిర్యాది కుమారుడు మరియు అతని స్నేహితుడు కలిసి నరసరావుపేట కు వెళ్లి తిరిగి వస్తుండగా సుమారు 6:15 నిమిషాల సమయంలో యలమంద బైపాస్ రోడ్డు వద్ద ఫిర్యాది ఊరికి పోవు మార్జిన్ లో భారత్ పెట్రోల్ బంక్ మూల మీద ఫిర్యాది కుమారుడు మరియు తన స్నేహితుడు నిలుచుని ఉండగా ఏపీ 07 టి ఎం 5805 టిప్పర్ డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా, హారన్ కొట్టకుండా వచ్చి రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఫిర్యాది కుమారుడిని గుద్దగా రక్త గాయం అయ్యి చనిపోగా నరసరావుపేట రూరల్ వారు కేసు నమోదు చేసినట్లు, ఆర్టీవో నరసరావుపేట ఆఫీస్ వారు ఎం వి ఐ రిపోర్టు జారీ చేసినట్లు, సదరు కేసుని ఫిర్యాది నరసరావుపేట 13 వ అడిషనల్ డిస్టిక్ట్



కోర్ట్ నరసరావుపేట నందు కేస్ ఫైల్ చేసినట్లు, సదరు కేసు నందు ఇన్సూరెన్స్ కంపెనీ అయిన సుందరం జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, సదరు టిప్పర్ ఓనర్ ఇన్సూరెన్స్ ఉంది అని ఫిర్యాది కి, పోలీసు వారికి, ఆర్టీవో నరసరావుపేట వారికి ఇన్సూరెన్స్ కాపీ ఇచ్చినట్లు, ఫిర్యాది నరసరావుపేట కోర్టు నందు ఇన్సూరెన్స్ కంపెనీ వారిని రెస్పాండెంట్ 3, పార్టీగా జాయిన్ చేసినట్లు, శ్రీ కోర్టు వారు ట్రయల్ కండక్ట్ చేయగా సదరు ఇన్సూరెన్స్ ఫేక్ ఇన్సూరెన్స్ అని తేలగా ఫిర్యాది తిరుమల స్టోన్ క్రషర్స్ ఓనర్ కు ఫోన్ చేసి అడగగా దానికి మీకు చేతనైనది చేసుకో, ఇంకొకసారి ఫోన్ చేస్తే నిన్ను చంపుతాను అని బెదిరించినందుకు గాను ఫిర్యాది అడిషనల్ ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.

ఈ కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి ,మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.